# మానవత్వం

—శివప్రసాద్

అర్ధరాత్రి

"టంగ్...టంగ్..."

ఉలిక్కిపడి లేచింది పార్వతి... మనసులోనే ఆ గంటలను లెక్కపెట్టుకుంది... పన్నెండు...!!

తలత్రిప్పి ప్రక్కకు చూచింది పగలంతా ఆఫీస్ పనితో అలసిపోయిన శివనాథ్ హాయిగా నిద్రపోతున్నాడు. గ్రీన్ లైట్ వెలుగులో అతని మోము అమాయకంతో మెరిసిపోతుంది. భర్తనాలా చూడగానే ప్రేమనిండిన కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగినై...!!

ఆలస్యమైతే మనోహర్ కోపం రావచ్చు...! నిశ్శబ్దంగా మంచం దిగింది అంతకన్నా శబ్దంగాకుండా తలుపు గడియ తొలగించింది.. గాజులు బాగా వెనక్కు నెట్టుకుని... పెరటివైపు నడిచింది...!!

మల్లెపందిరి క్రింద అసహనంగా అటూ యిటూ తిరుగుతున్న మనోహర్ "ఇంతా ఆలస్యమైందేం...?!" దాదాపు ఘర్జించాడు...!!

"దయచేసి మెల్లగా మాట్లాడుమనూ..." దీనంగా ప్రార్థించింది పార్వతి...!

"నాన్సెన్స్... ఈ అర్ధరాత్రిళ్ళు తిరగలేక చస్తున్నాను... నా కొక్కసారె వెయ్యిరూపాయలు కావాలి...!! అధికారం ధ్వనించిందాతనిస్వరంలో!

"హుఁ... వెయ్యిరూపాయలెక్కడ తెమ్మంటావుమనూ...!!" గద్గదస్వరంతో నీరసంగా అందిపార్వతి!

"అదంతా నాకు తెలియదు... బంగారు పిచికను పట్టేవుగా... సంపాదించు... యింతకష్టపడి అర్ధరాత్రి వచ్చేనన్న కృతజ్ఞత లేకుండా మాట్లాడతావేం... పారూ...?" దగ్గరగా వచ్చేడతను.

"కృతజ్ఞత...! దానికర్థం తెలిస్తే నన్నిలా హింసిస్తావామనూ...! ఏదో తెలిసీ తెలియనివయసులో... నిన్ను ప్రేమించేనని భ్రమపడ్డరోజుల్లో నీకు ప్రేమలేఖలు వ్రాసేనని... ఇంతశిక్ష విధిస్తావా?!" దుఃఖాన్ని ఆపుకోడానికి విఫలప్రయత్నం జేస్తుంది పార్వతి.

"అవును... కృతజ్ఞుడను కనుకే... ఆ ప్రేమలేఖ లింతవరకూ నీ భర్తకు చూపించి... నీ జీవితాన్ని నాశనం చేయకుండా... నీవిచ్చే ముష్టిడబ్బుతో సంతృప్తి చెందుతున్నాను...! శనివారంనాడు నేను వైజాగ్ వెళుతున్నాను... శుక్రవారంరాత్రి సరిగ్గా పన్నెండు గంటలకొస్తాను... వెయ్యిరూపాయలు ...వింటున్నావా...? వెయ్యి రూపాయలు రెడీచెయ్... ఇప్పుడేందెచ్చావివ్వు..." ఆజ్ఞాపించేడు మనోహర్.

"నాదగ్గరొక్క పైసా కూడా లేదు మనూ... నన్ను క్షమించు..." 'ఈ క్షమాపణలతో నా కడుపునిండుతుందా...? కథలు రాసేబుద్ధిపోనిచ్చుకున్నావు గాదు... డబ్బివ్వకపోతే...నా సంగతి తెలుసుగా... నీవు నాకు ప్రేమవలకబోస్తూ రాసినఉత్తరాలన్నీ నీ భర్తకు..." "వద్దు...వద్దు... ఆ పనిమాత్రం చేయకు. వారికిసంఘంలో చాలా గౌరవముంది. యిదిగో ఈసారికీ నాలుగుగాజులూ తీసుకెళ్ళు. వారు లేస్తారింక వెళ్ళు" ఏడుస్తూ వెనక్కు తిరిగింది. "గుడ్. అలా రా దారికి." క్రూర విషపు నవ్వు వికటంగా నవ్వుకుంటూ వస్తా శుక్రవారం అంటూ ఆ నిశీధిలో నిష్క్రమించెడు.

కన్నీళ్లు తుడుచుకుని గదిలో కాలుబెట్టింది. పెద్దలైటు వేసింది. శివనాథ్ మంచినీళ్లు త్రాగుతున్నాడు. పార్వతి గుండెశబ్దం ఆమెకే వినిపిస్తోంది.!!

"ఎక్కడికి వెళ్ళావ్ పారూ?" శివనాథ్ సాధారణంగానె అడిగినా, భర్త అలాప్రశ్నించేసరికి, పార్వతిలో రక్త ప్రసరణ ఆగిపోయింది.!!

"ఏమనిచెప్పాలి?" ఆవిడాలోచించేలోపలే దుప్పటిపైకి లాక్కుంటూ బాత్ రూముకా సరేలైటార్పి పడుకో. శివనాథ్ అన్నాడు.

థాంక్ గాడ్ ఈలాంటి ప్రేమమూర్తికా ద్రోహంచేయడం.? ఈ విషవలయాన్నుండి తప్పించుకోవడమెలా నే చేసిన నేరం. మనోహర్ కి వ్రాయడం మాత్రమే అంతకుమించి ఏ పాపమూ ఎరుగను. నాకెందుకు భగవాన్ ఈ శిక్ష!— ఆవిడ హృదయం మౌనంగా రోధించింది! ఆలోచనలతో అలసిపోయి ఎప్పుడో తెల్లవారుఝామున నిదురపోయింది.

## 2

పార్వతికి తెలివొచ్చేసరికి ఇల్లంతా గందరగోళంగా వున్నట్టనిపించింది...! తృళ్ళిపడి మంచంనుండి క్రిందికి దిగింది! పూజాగదినుండీ అత్తగారి మధురస్వరం

సుప్రభాతంవినిపిస్తోంది. ఆవిడాలాస్యంగా లేవడమిదే మొదటిసారి.!! త్వరత్వరగా బాత్‌రూమ్‌కి పరుగెత్తింది.

బట్టలుమార్చుకుని వంట గది లోకి వెళ్ళింది,

ఏమ్మా. కళ్ళాలా ఎఱ్ఱగావున్నాయి రాత్రి సరిగా నిదురపట్టలేదా.' అత్తగారి అప్యాయతకేసుని సమాధానం చెప్పాలో తెలియక వారు ? అర్ధోక్తిలోనే ఆగిపోయింది పార్వతి ప్రశ్న.

ఏదో పనుందనిబజారు కెళ్ళేకమ్మా వస్తానులే, నీవు టిఫిన్ చేయ్. ముందుగానే సమాధానం చెప్పిన అత్తయ్యామా, ఆవిడాప్యాయతతో పెట్టిన ఉప్మాలోని జీడిపప్పులను చూస్తూ కూర్చుంది పార్వతి. వారి నొక్కసారి చూడాలి అదే పార్వతి వుద్దేశం.

## 3

పారూ..పారూ. హడావుడిగాలోనికొచ్చాడు శివనాద్.

ఏమటండీ గాబరాగా ఎదురొచ్చింది పార్వతి.

కళ్ళు మూసుకుని. చేతులు చాపు ఆజ్ఞ నిరుత్తరయై అలాగే చేసింది.

ఆ చేతికి నాలుగూ, ఈచేతికి నాలుగూ బంగారు గాజులు తొడిగి రెండు చేతులూ కలిపిపట్టుకున్న ముద్దుపెట్టుకున్నాడు, టక్కున కళ్ళుతెరచెడ. అందమైన డిజైన్‌తో గాజులు ధగధగా మెరిసిపోతున్నాయి ! ఆడ కళ్ళల్లో నీరు. ప్రేమ పారవశ్యంలో' గిర్రున తిరిగినై .!!

వీటిని మాత్రం ఎప్పుడూ తీయ .!! శ్రీవారాజ్ఞకు శిలా ప్రతిమైంది పార్వతి.!! వీటినిమాత్రం — అంటే? యింతకు ముందన్నని తీసి మనోహర్ కిచ్చినట్లు వారికి తెలుసా.?— అవిడా లోచనలో వుండగనే అందుకున్నాడు శివనాద్ — ఏమిటాలా ఆలోచిస్తున్నావ్...? పసుపురాసుకుని స్నానం చేయడానికని... అన్నీ దీస్తావుగా... అప్పుడుకూడా తీయవద్దనినావుద్దేశం.

తేలిగ్గా గాలిపీల్చుకుంది పార్వతి.

భోంచేసేవా...? శివనాద్ ప్రశ్న

మీరింకా రాలేదని...

అదిగో... నాకోసం యెదురుచూడ వద్దని చెప్పలా...?

ఏమండీ... అతనినజానికి తలనానించి గోముగాఅంది పార్వతి.

చెప్పు ఏంకావాలి...? నిశ్చలంగా వుంది శివనాద్ స్వరం.

మీరు నన్ను ఎప్పుడూ యిలాగే ప్రేమగా చూస్తారా? ఎప్పుడైనా చిన్న తప్పుచేసినా...?

పిచ్చి పారూ... లేనిపోని వేవో ఊహించుకుని కలవరపడుతున్నావు... నాది అచంచలమైన మనస్సు. నాకు తెలుసు నీ వెప్పుడూ తప్పుచేయవు పార్వతికి మాట్లాడే అవకాశమీయకుండా కన్నీరుతుడుస్తూ దగ్గరుగా తీసుకున్నాడు శివనాద్,

అమ్మాయ్ పార్వతీ వాడెప్పుడొస్తాడో ఏమో నీవు భోజనానికి రామ్మా పిలుస్తూనే వచ్చిన శకుంతలమ్మ కొడుకును జూచి నీవూ వచ్చేవే నాయనా అంద్ అప్యాయంగా.

అవునమ్మా. పార్వతికి గాజులు కూడా తెచ్చాను.

నలేలే వారం రోజుల నుండీ నేను మొత్తుకుంటుంటే... యిప్పుడా తెచ్చేవ్...?

శ్రీవారు చేతికిగాజులు తొడిగినప్పటికన్నా అందులో అత్తగారి ప్రమేయముందని తెలిసినప్పుడు పార్వతి కళ్ళు ఆర్ధంతో వర్షించేయ్.

అత్తగారూ మీరూ కూర్చోండి. నేవడ్డిస్తా మెల్లిగా అంది పార్వతి

కావాలంటే యింటిపెత్తనం దీసుకోగాని నంటింటిమీదకు మాత్రం దండయాత్రచేయకు తల్లీ నీకు పుణ్యముంటుంది. నవ్వుతూనేకూరలగుత్తి తీసుకుంది శకుంతలమ్మ.

యింతటి పవిత్ర దేవాలయంలోనే నుండ తగినదాననేనా.?? తనకు తాను ప్రశ్నించుకుంది పార్వతి.

(19వ పుటలో)

త్వరలో

శ్రీమతి పాలకోడేటి వరలక్ష్మిగారు రచించిన సీరియల్ నవల

"ఆరాధన"

ధారవాహికంగా ప్రచురిస్తున్నామని తెలియజేయడానికి సంతసించుచున్నాము.

—సంపాదకుడు

## మానవత్వం

(8వ పుట నుండి)

### 4

శుక్రవారం

అర్ధరాత్రి

పన్నెండు గంటలూ లెక్కపెట్టు కుంది పార్వతి.

భగవంతుడా! ఎన్నాళ్ళు నాకీశిక్ష? హృదయావేదనలో మంచందిగి భర్తను చూచింది ప్రశాంతంగా నిదురబోతు న్నాడు శబ్దంగాకుండా చేతులుజోడించి శ్రీవారికి నమస్కరించి పెరడుజేరింది.

యింతాలస్యమా? హుంకరించేడు మనోహర్.

నన్నెందిలా చిత్రహింసజేస్తావ్ నా ఉత్తరాలు నాకు తిరిగిచ్చేయ్. మనోహర్‌ను ప్రార్థించింది పార్వతి.

అలాగే మరా వెయ్యిరూపాయలూ తెచ్చేవా? లాలన ఎక్కడ తెమ్మటావ్ కట్టం తేలేననేగా నీవు నన్ను తిరస్కరించింది. కళ్ళు తుడుచుకుంది— ఆ చిఱువెలుగులో ఆమె చేతిగాజులు మెరిసినై.!!

అహా! గాజులు భలేగున్నాయే. అవి చ్చేయ్ అధికారం ధ్వనించింది మనోహర్ స్వరంలో.

ఇవ్వను నీవు నన్ను నిలువునా చంపినా యివిమాత్రం యివ్వను. యివి నాకు వారు ప్రేమతో బెట్టిన కానుక... మొండిధైర్యంతో నిశ్చలంగా అంది పార్వతి.

యివ్వకపోతే ఏం జేస్తానో తెలుసా...?

ఏంజేస్తావ్...? భీకరంగా విని పించింది శివనాద్ గొంతు దానితో పాటు టక్ మంటూ లైటు వెలిగింది...!! నైట్‌గౌన్ బిగించుకుంటు శివనాద్ ఒక్కొక్కమెట్టూ క్రిందికి దిగుతుంటే... యిద్దరిగుండెలూ ఆగిపోయినై...!!

ముందుగా తేరుకున్నాడు మనోహర్.

అదికాదు శివనాద్... యిది... నాకు...

నోర్ముయ్ వెధవ... ఖంగుమంది శకుంతలమ్మ గొంతు.

నేనె, అదీ, యిదీయని పిలువను ...నీకెంత ధైర్యంరా.

ముందుకొచ్చింది శకుంతలమ్మ, అత్తగారి దగ్గఱగా జేరింది పార్వతి.

మనోహర్... పార్వతి నీకు రాసిన ఉత్తరాలు నాకు చూపించాలనేనా... నీయభిప్రాయం...? నీ శ్రమఅక్కర్లేదు యివిగో... అవన్నీ నా దగ్గర కెప్పుడో చేరినై ...కానీ... మరోరహస్యం జెబుతున్నాను... గుండె చేత్తోబట్టుకుని విను... నీ భార్య లలిత నాకు ప్రేమలేఖలు రాసింది... మరి... ఆవిడకూ, నాకూ కూడా... అక్రమ... నో... నేన్నమ్మను... నాలలిత అలాంటిది గాదు...!! శివనాద్ చెప్పడం పూర్తిగాకముందే పెద్దగా అరిచేడు మనోహర్.

ఎందుకని...? శివనాద్ ప్రశ్న.

ఉత్తరాలు రాసినంత చొరవగా ...ఏ ఆడపిల్లా... అంత త్వరగా ... పురుషుణ్ణి చేరలేదు... మనోహర్ అనుభవం.

శెహభాష్ బావా... మరి... ఆ పచ్చినిజం దెలిసిన నీవే పార్వతినెందుకు భయపెడుతున్నావ్...? ప్రశ్నిస్తున్న భార్యను చూడగానే నిరుత్తరుడై ల ..లి...తా... గొణిగేడు మెల్లగా.

అప్పుడే తలెత్తింది పార్వతి.

పిచ్చిపిల్ల... ఈ మాత్రానికే భయపడి ఎంత చిక్కిపోయేవో చూడు... ఈ విషయం నాకు ముందెజెపితే ఎప్పుడో పరిష్కరించే దాన్ని... ప్రేమగా కోడలితలనిమిరింది శకుంతలమ్మ.

అత్తగారూ... మీరు నిజంగా దేవతలు... కాళ్ళకు చుట్టుకు పోయింది పార్వతి.

కాదమ్మా... శిక్షించడంలో గొప్పతనం లేదు... క్షమించడం లోనేయుంది మానవత్వం...! ఏరామనూ... నీ కప్పుడప్పుడూ చదువుకు సాయంజేస్తున్నందుకు .. యిదా నీ కృతజ్ఞత...? హుంకాగా ప్రశ్నించింది శకుంతలమ్మ

నన్ను క్షమించడమ్మా... పశ్చాత్తాపంతో అన్నాడు మనోహర్

అదేం వీల్లేదు బావా... నీవు పార్వతక్క కాళ్ళుబట్టుకుంటే గాని ... నేను కాపురానికి రాను... గారాముగా అంది లలిత.

అందరూ నవ్వేరు.

అయితే... నీవూ మా శ్రీవారి కుత్తరాలు రాసేవా? జిజ్ఞాసగా అడిగింది పార్వతి.

భలేదానివే... నేను మూడో క్లాసైనా చదువుకోలేదు. నేనేం రాస్తాను... యిదంతా మీ యత్తగారి పథకం... లలిత సమాధానానికి మరొక్కసారి భక్తితో అత్తగారి కళ్ళల్లోనికి జూచింది పార్వతి.